# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**టౌన్ రిపోర్టర్ గూడూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 22:** గూడూరు పట్టణంలోని 1వ వార్డు, శాంతి నగర్‌కు చెందిన కొత్తపల్లి రమణయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 50,000 ఆర్థిక సాయాన్ని శనివారం క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ పేదవారి ఆరోగ్య భద్రత కు, ఆపదసమయంలో అనారోగ్య పీడితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందనీ, ఇది ఆ దిశగా తీసుకున్న మరో ముఖ్యమైన చర్య అని తెలిపారు. ఈ సందర్భంగా రమణయ్య ముఖ్యమంత్రి కి, శాసన సభ్యుల కు కృతజ్ఞతలు తెలిపారు.


# పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప

అన్నమయ్య జిల్లా


# ఆర్థిక పరిపుష్టితో జిల్లా ముందంజలో సాగడం అభినందనీయం..!



కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ







**పెన్ పవర్ కడప, ఫిబ్రవరి 22 :** ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టితో పాటు అన్ని ప్రమాణికాలలో వైఎస్ఆర్ జిల్లా ముందంజలో కొనసాగడం అభినందనీయం అని.. కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ అన్నారు.

శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన.. ఆకాంక్షిత జిల్లాలో "ఆర్థిక పరిపుష్టి – కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్" అనే అంశంపై బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో.. ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి... ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. వారితో పాటు కెనరా బ్యాంక్ డిజిఎం ఆర్తి అగర్వాల్, ఎస్.ఎల్.బి.సి. కన్వీనర్ శ్రీనివాస్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ మాట్లాడుతూ.. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం "నీతీ ఆయోగ్" ద్వారా అత్యుత్తమ పురస్కారం బహుకరించడం అభినందనీయం అన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారం వరించగా.. అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. అందుకోసం సంబందిత అన్ని రకాల ప్రమాణికాలలో అత్యుత్తమ సేవలు, అన్ని రకాల లక్ష్యాలను సాధించడంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన నిర్దిష్ట ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో ఆయా శాఖల జిల్లా అధికారుల కృషి అభినందనీయం అన్నారు. ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో ఆర్థిక పరిపుష్టి అనే ప్రమాణిక పాత్ర 10% శాతమే అయినా.. బ్యాంకర్ల సహకారం ఎంతో కీలకమైనదన్నారు. ఇప్పటి వరకు ఆకాంక్షిత జిల్లాల లక్ష్య సాధనలో వైఎస్ఆర్ జిల్లా నోర్దేశించిన అన్ని రంగాల్లో పురోగమనంలో ముందుకు సాగడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నాయని... ఈ విషయంలో డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనివ్వాలన్నారు.

జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్.పి.ఓ., రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి.. వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. సమాజిక భద్రతలో భాగంగా.. వృద్ధాప్య మహిళా సంఘాలను ఏర్పాటు చేసి.. ఆయా సంఘాల పటిష్టతకు కృషి చేయాలన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు లబ్ధి చేకూర్చాలని బ్యాంకు అధికారులను సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, వైద్య ఆరోగ్య శాఖలు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ ద్వారా.. వారికి నిర్దేశించిన ప్రమాణికాల ఆధారంగా బ్యాంకుల సహకారంతో జిల్లా ఆర్థిక పరిపుష్టి పెంపొందించాలన్నారు.

కార్యక్రమంలో ముందుగా జేసీ అడితిసింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, జిల్లా పరిపాలన యంత్రాంగం, ఆయా శాఖల అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. జిల్లా ఆర్థిక రాబడులను పెంచే లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని రంగాల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి.. మెరుగైన ఉపాధి అవకాశాలను సృష్టించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 10 రూపాయల నాణేలను మార్కెట్లో సులభంగా చెలామణి అయ్యేలా వ్యాపారులకు అవగాహన పెంచాలని.. జిల్లా యంత్రాంగం బ్యాంకర్లను ప్రోత్సహించిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక–ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం జరుగుతోందన్నారు.

అనంతరం జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని, ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధనలో భాగంగా కీ పాయింట్ ఇండికేటర్స్ పై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ సమీక్షించారు.

కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం... సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని వివరించారు.

ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రిజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ చెక్‌పోస్ట్ తో అక్రమార్జన - నల్లయ్యగారి పాలెం వద్ద సిలికా మాఫియా -చోద్యం చూస్తున్న అధికారులు











**టౌన్ రిపోర్టర్ గూడూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 22**

తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గానికి చెందిన చిల్లకూరు మండలం నల్లయ్యగారి పాలెం సమీపంలో సిలికా మాఫియా కార్యకలాపాలు మళ్లీ చెలరేగాయి. ఈ మాఫియా నల్లయ్యగారి పాలెం ప్రాంతంలో అక్రమ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోందని తెలుస్తోంది.

ఈ అక్రమ చెక్‌పోస్టుల వద్ద భారీగా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం. సిలికా రవాణా కోసం ఉపయోగించే లారీలను ఆపి, అడ్డదిడ్డంగా సిలికా మాఫియా డబ్బులు వసూలు చేస్తున్నారట. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ దందా రోజురోజుకూ పెరిగిపోతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం స్పందించాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మాఫియా దందాతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారుల పై ఎలాంటి అనుమతి లేకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడమే కాకుండా, స్థానికుల రాకపోకలపై కూడా దోపిడీ విధానాలను అమలు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ దందాను అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, సిలికా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక పోలీస్ అధికారులు ఈ అంశంపై దర్యాప్తు చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## హిందూ పవిత్ర గ్రంధం భగవద్గీత పై ప్రమాణం చేసిన అమెరికా ఎఫ్బిఐ డైరెక్టర్

**పెన్ పవర్ కడప ఫిబ్రవరి 22**

భారత సంతతికి చెందిన కాష్ పటేల్ శుక్రవారం ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ యొక్క తొమ్మిదవ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రమాణ స్వీకారంలో హిందువుల పవిత్ర గ్రంథమైన భగవద్గీతపై ప్రమాణం చేయడం చాలా విశేషం. ఇది ఒక మంచి సందర్భం, ఎందుకంటే ఆయన భారతీయ సంతతికి చెందిన వ్యక్తిగా ఈ అతి ప్రతిష్టాత్మక పదవిని చేపట్టారు.

క్రిస్టోఫర్ వ్రే స్థానంలో, కాష్ పటేల్ ఎఫ్ బి ఐ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన భగవద్గీతపై ప్రమాణం చేయడంతో భారతీయులు ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది ఒక చారిత్రక ఘట్టం, ఎందుకంటే భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా పటేల్ తన ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు.

కాష్ పటేల్ ఈ అవకాశాన్ని తన జీవితంలో అత్యంత గొప్ప గౌరవంగా భావిస్తున్నారని తెలిపారు. ఆయన

ఎఫ్ బి ఐ యొక్క ప్రధాన సమాఖ్య చట్ట అమలు చేసే సంస్థకు నాయకత్వం వహించడం ఎంతో కీలకమైన దశగా భావిస్తున్నారు. పటేల్ తన విధుల్లో సమగ్రత మరియు న్యాయాన్ని పునరుద్ధరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఎఫ్.బి.ఐ కి మరింత శక్తివంతమైన, సమర్థవంతమైన



నాయకత్వాన్ని అందించాలన్న సంకల్పంతో ఆయన పని చేయాలని ప్రస్తావించారు.

అయితే, పటేల్ ప్రమాణ స్వీకారం తర్వాత, అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, "పటేల్ ఈ పదవిలో అత్యుత్తమ వ్యక్తిగా ఉండనున్నారని భావిస్తున్నాను" అన్నారు. ఆయన ఎఫ్ బి ఐ ఏజెంట్లు పటేల్‌ను ప్రేమిస్తారని కూడా వెల్లడించారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి: పంచాయతీ సెక్రటరీ గోవిందయ్య...



**ఏర్పేడు , ఫిబ్రవరి 22 పెన్ పవర్ ప్రతినిధి...** మండలంలోని అంజిమేడు గ్రామంలో స్వచ్ఛభారత్ స్వఛ్ఛా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఇంటింటికి తిరిగి వ్యర్థాల ను ఏవిధంగా వేరుచేసి చెత్త బండికి అందచేసే విధానాన్ని వివరించడం జరిగింది. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు చెవిరెడ్డి గోపాలరెడ్డి పంచాయతీ కార్యదర్శి గొవిందన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య, డిజిటల్ అసిస్టెంట్ మహేష్ , సామాజిక కార్యకర్త చెవిరెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ గారు, కబ్జా నుండి చక్రాల మడుగు ని కాపాడండి.





ఇరిగేషన్ అధికారులరా సర్వేచేసి చక్రాలమడుగుని కాపాడండి.

బ్రిడ్జి పక్కన కబ్జా కు గురై చదును చేసిన చక్రాలమడుగు.



**అన్నమయ్య జిల్లా, రాజంపేట పెన్ పవర్ ఫిబ్రవరి 22:**

రాజంపేట నుండి చిట్వేల్ వయా నెల్లూరు, విజయవాడ కు వెళ్లాలంటే చక్రాలమడుగు బ్రిడ్జి పైన నుండి వెళ్ళాలి.

చక్రాలమడుగు వెడల్పు, విస్తీర్ణం వంద మీటర్లు పైగానే ఉన్నదని రాజంపేట ప్రజలు అంటున్నారు.

వర్షకాలం వచ్చి వర్షాలు పడితే శేషాచల అడవుల్లో నుండి మడుగు ద్వారా పోలి చెరువు లోకి వర్షపు నీళ్లు చేరి నిల్వవుంటాయి.

కాని ఇప్పుడు కొందరు చక్రాలమడుగు ని కబ్జా చేసి దొంగ రిజిస్ట్రేషన్ లు చేయుంచుకొని, 2000 వ సంవత్సరములో మడుగు పక్కన హైవే బైపాస్ రోడ్ వేయడంతో, భువనగిరి పల్లి ఆర్చి నుండి మాజీ ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి కార్యాలయం దాకా కబ్జాలు చేసి రూమ్ లు కట్టి భాడుగలకు ఇచ్చారు.

అలాగే కొంతమంది రైతులు దగ్గర కొన్ని స్థలాలు కొనుకొని మరి కొంచెం ప్రభుత్వ భూములను మరియు చక్రాల మడుగు కు సంబందించిన స్థలాలను కబ్జా చేసి ఇంటి ప్లాట్స్ వేసి అమ్ముకుంటున్నారు.

చక్రాలమడుగు ని కబ్జా చేయడం వలన వెడల్పు విస్తీర్ణం తగ్గి, గత 15 సంవత్సరాలు క్రితం ఊటుకూరు చెరువు తెగి చెరువు నీళ్లు మొత్తం పివై సినిమా దియోటర్ లొకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురియ్యారు.

అలాగే చెరువు నీళ్లు అందరి ఇంటిలోకి నీళ్లు రావడంతో వంట సామానులు, కొయ్య మిషన్ లో ఉన్న మొక్కలు, కొయ్యలు, చాలా మంది ప్రజలు ఆస్తులు నష్టపోయారు.

ఎప్పుడు వర్షాలు పడిన వర్షపు నీళ్లు టౌన్ లోకి వస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి భువనగిరి పల్లి ఆర్చి దగ్గర నుండి బోయనపల్లి దాకా చక్రాలమడుగు ను వెడల్పు విస్తీర్ణన్ని సర్వేచేయించి అక్రమంగా కట్టిన రూమ్ లను తొలగించి చక్రాలమడుగు ని కాపాడాలని రాజంపేట ప్రజలు కోరుతున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే డాక్టర్ పాశిం ప్రజాదర్బార్






**టౌన్ రిపోర్టర్ గూడూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**
గూడూరు నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారంలో
శాసన సభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ ముందడుగు వేశారు. పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో
నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందించి సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని
మరలా చేపట్టబోయే గ్రీవెన్స్ డే నాడు ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని అర్జీదారులు రిపీట్ గా రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.
డా. సునీల్ కుమార్ మాట్లాడుతూ
ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం ప్రభుత్వానికి ముఖ్యం అని సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని, ప్రజలు అందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గూడూరు నియోజకవర్గ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమం



**,పెన్ పవర్ ఫిబ్రవరి 22 ప్రతినిధి ముత్తుకూరు:** ముత్తుకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట అధికారులు ప్రత్యేక ప్రజా విజ్ఞాపనలు పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ప్రత్యేక గ్రీవెన్స్ డే సందర్భంగా రెండు వేలకు పైగా ఫిర్యాదులు తమకు అందాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ఇంత పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయనకు పెద్ద సంఖ్యలో మండల ప్రజలు అర్జీలు అందచేశారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాల ధ్రువ పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై ఇచ్చే అర్జీలు సీఎం కార్యాలయానికి పంపించి రికార్డు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో రాష్ట్రంలో ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన నియోజకవర్గం సర్వేపల్లి అన్నారు. అధికారులు రెండు ఇసుక లారీలు పట్టుకుంటే నేను ఇసుకలో కోటి రూపాయలు దోచుకున్నానని అనడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మిసురేంద్ర, మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, రాధా కృష్ణ నాయుడు, నీలం మల్లికార్జున యాదవ్, ఎంపీడీవో నాగమణి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తిలో ప్రైవేట్ పాఠశాలల తనిఖీ



**కాళహస్తి ఫిబ్రవరి 22 పెన్ పవర్ ప్రతినిధి:**శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని ప్రైవేటు స్కూల్ బస్సులను డి.ఎస్.పి నరసింహమూర్తి శనివారం తనిఖీ చేశారు డీఎస్పీ మాట్లాడుతూ పిల్లలను స్కూల్ నుంచి ఇంటి వరకు జాగ్రత్తగా పంపించాల్సిన బాధ్యత డ్రైవర్ కుండాలని సూచించారు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఫస్ట్ ఏఈడ్ బాక్స్ అందుబాటులో ఉండాలన్నారు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఆర్ సి ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ అప్డేట్ చేసుకోవాలని ఆయన సూచించారు

# మనోబంధు ఫౌండేషన్. రామకృష్ణమ రాజు పిలుపు







## మానవతా దృక్పథంతో స్పందించండి..

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ ఫిబ్రవరి 22.** మతిస్థిమితం లేకుండా రోడ్డు మీద పడి ఉన్న వారి జాడ మాకు తెలపండి!
అంబులెన్స్ లో వారిని హాస్పిటల్ చేర్పించి చికిత్సను వారికి అందించి ఆరోగ్యవంతులుగా వారిని ఇంటికి చేరుస్తాం.
మనోబంధు ఫౌండేషన్ వారు రామకృష్ణ మరాజు ఆధ్వర్యంలో దాదాపు 5 మంది వాలంటీర్లతో కడప అన్నమయ్య అనంతపురం జిల్లాలలో విస్తృతంగా మానవతా దృక్పథంతో స్పందించి
మతిస్థిమితం లేకుండా రోడ్డు మీద పడి ఉన్న వారి జాడ మాకు తెలపండి అంటూ కడపలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్టు వారిని సంప్రదించి వారి జాడ తెలియజేయండి. మానవతా దృక్పథంతో స్పందించి మాకు కాల్ చేయండి. మా టీం సభ్యులు వచ్చి వారిని అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ హాస్పటల్ నందు చేర్పించి చికిత్సను వారికి అందించి మానవీయతను చాటుకునే ఈ ప్రయత్నంలో మాకు సహకరించండి అంటూ ఉదయం రిమ్స్ పోలీస్ స్టేషన్, చిన్న చౌక్ పోలీస్ స్టేషన్,
వన్ టౌన్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, మొదలైన కార్యక్రమంలో మనోబంధు నేషనల్ చైర్మన్ రామకృష్ణ మరాజు, ముక్తి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, సురేష్ బాబు, నగరంలో విస్తృతంగా పర్యటించి ముగ్గురిని అనాధ శరణాలయాల్లో చేర్చి, ఇరువురికి కౌన్సిలింగ్ ద్వారా , వారిని తొందరలో హాస్పిటల్ చేర్చే విధంగా
ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో భాగంగా ఆదివారము ,సోమవారము అనంతపురం జిల్లాలో మన బంధు ప్రోగ్రామ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ తో పాటు, మతిస్థిమితం లేకుండా రోడ్డు మీద పడి ఉన్న వారిని నిరంతరముగా హాస్పిటల్ చేర్చి విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు. తరువాత రాయలసీమలో నంద్యాల, కర్నూలు జిల్లాలో మతిస్థిమితం లేని వారు మురికి నీళ్లు తాగుతూ చెత్త నుండి ఆహారాన్ని తింటూ వారు దిబ్బర పరిస్థితులలో జీవిస్తున్నారు. వీరి కోసము ప్రభుత్వాలు గానీ పౌర సమాజం గానీ అవసరమైన స్థాయిలో స్పందించడం లేదు.
నిష్టుర సత్యం ఏమిటంటే మనమందరము వీరికి అలవాటు పడిపోయాము. వారు రోడ్లమీద కనిపిస్తున్న అసలు వారు లేనట్టే ప్రవర్తిస్తున్నాము. ఆదరించే వారు లేక ఎటువంటి దిక్కు లభించగా మానసిక అనారోగ్యాలకు గురైన వారు నిరాశ్రయులయి వీధులలో తిరుగుతూ ఉండటం మానవత్వానికి మచ్చ అని ముక్తి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరాశ్రయులుగా సంచరించే ఒక్క మానసిక రోగి కూడా లేకుండా అందర్నీ ఆసుపత్రుల్లో లేదా షెల్టర్ లో చేర్పించే కార్యక్రమంలో మీరు కూడా మాతో భాగస్వాములు కావాలని రామకృష్ణమరాజు కొనియాడారు.
ఈ కార్యక్రమాలలో భాగంగా కడపలో మానవతా సేవా సంస్థ చేసేటటువంటి కార్యక్రమాలను పూర్తిగా ఆలకించి వాటిని గురించి మానవతా కార్యాలయాన్ని సందర్శించారు.
మతిస్థిమితం లేకుండా రోడ్డు మీద ఉన్న వారిని జాడ మాకు తెలపండి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 9246563738,













# బైరెడ్డి శివ మోహన్ రెడ్డి. మానవతా సేవ.











**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 22.** ఇటీవల రాయలసీమ జిల్లాలలో మనోబంధుసేవా కార్యక్రమాలు భీమవరం నుండి వచ్చిన మనోబంధు ఫౌండేషన్ బృందం కడప నగరంలోని
జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన
కార్యక్రమంలో మానవతా పట్టణ ప్రెసిడెంట్ మరియు నాగార్జున కళాశాల ప్రిన్సిపాల్ శివ మోహన్ రెడ్డి బైరెడ్డి తో
మానవతా సేవా కార్యక్రమాల గురించి
అడిగి తెలుసుకున్నారు. మానవతా కార్యక్రమాల వివరాలు గురించి బైరెడ్డి శివ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మానవతా సేవా కార్యక్రమాలు నిత్యము ఒకరినొకరు సహాయ సహకారాలు అందించే కార్యక్రమాలలో భాగంగా మానవతా సంస్థ యొక్క ఆశయాలు, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులు నైతిక విలువలు, పేద మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు, రక్తదాన సేవా కార్యక్రమాలు, ఉచిత శాంతి రథాలు, ఉచిత బాడీ ఫ్రీజర్స్, ఉచిత అంబులెన్స్ సౌకర్యము, ఇటీవలనే నేషనల్ చైర్మన్ ఫౌండర్ ఆత్మీయ సహకారము కేవలము మా సభ్యులకు మాత్రమే, అనేక కార్యక్రమాలు
మానవతా కుటుంబ సభ్యులకు అందిస్తున్నట్లు శివ మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, శివారెడ్డి, సురేష్ బాబు, నాగార్జున డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బైరెడ్డి రామకృష్ణారెడ్డి,
సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# శ్రీకాళహస్తిలోని నాలుగు మాడా వీధులను పరిశీలించిన ఎస్పి

**శ్రీ కాళహస్తి/ ఫిబ్రవరి 22 పెన్ పవర్ ప్రతినిధి:**శ్రీకాళహస్తిలో శుక్రవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి ఈ పద్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నాలుగు మాడవీధులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు క్యూ లైన్లు పర్యవేక్షణ ట్రాఫిక్ సమస్య ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు హోల్డింగ్ పాయింట్లు 100 పర్సెంట్ ఫీల్ చేయవద్దన్నారు డ్రోన్ సహాయంతో భక్తుల రధిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ బందోబస్తు పర్యవేక్షించాలని ఆదేశించారు



# అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నేషనల్ హైవే 516 E గ్రహణం

**కూలీలను పెట్టి విగ్రహాని భద్రంగా తీయిస్తున్న జెడ్పీటిసి పోతురాజు బాలయ్య**

**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 22:-** చింతపల్లి హనుమాన్ జంక్షన్ కూడలిలో ఉన్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం మాజీ శాసనసభ్యులు కీ.శే.గౌరవ శ్రీ గొడ్డేటీ దేముడు గారి హయాంలో స్థాపించడం జరిగింది.అయితే ఈమధ్య కాలంలో జాతీయ రహదారి 516 హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్ళడం వలన రోడ్డు విస్తరణ లో బాగం గా విగ్రహం కూడా పోతుంది. తెలిసి చింతపల్లి జడ్పీటిసి పోతురాజు బాలయ్య అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కూలీలు పెట్టి అక్కడ ఉన్న విగ్రహానికి తీసి మరోచోటకు పెట్టుటకు ఏర్పాట్లు చేస్తున్నారు

నేషనల్ హైవే వారు నష్టపరిహారం కింద అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కొయ్యూరు వారి బ్యాంకు అకౌంట్ లో కొంత సొమ్ము జమచేసారనీ ఆ సంఘ అధ్యక్షులు శ్రీమతి శ్యామల వరలక్ష్మి గారు చెప్పారనీ అయితే ఎంత సొమ్ము జమ చేసారో తెలియదు అని అన్నారు.ఆసంఘ అధ్యక్షులు సభ్యులు తో కలిసి గౌరవ జాయింట్ కలెక్టర్ గారిని కలసి చింతపల్లి లో 20 సెంట్ల ప్రభుత్వ భూమి ఇస్తే అందులో ఈ అల్లూరి విగ్రహం తో పాటు మన్యం విప్లవ వీరులు విగ్రహాలు పెట్టి సందర్శకులకు అహ్లాదాకరం గా ఉండేలా చేస్తామనీ కోరామని దానికి సదరు జాయింట్ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు.అయితే ఇది జరిగి సుమారుగా ఆరు నెలల పైనే అవుతుందని కానీ అపని కార్యరూపం దాల్చలేదనీ అన్నారు.ఇప్పుడు ఈ విగ్రహాన్ని మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న ఖాళీ స్థలంలో దిమ్మ నిర్మంచి పది రోజుల లోగా ఆ విగ్రహాన్ని ప్రతిష్టిస్థామన్నారు.ఈవిషయంలో కొంత జాప్యం జరిగిందనీ ఏదిఏమైనా స్వాతంత్ర్య సమర యోధులు త్యాగాలు మరవరానివనీ వారి త్యాగాల ఫలితమే ఈరోజు మనం ఈ స్థితిలో ఉన్నామని కొనియాడారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**తహసీల్దార్ టి రామకృష్ణ**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 22:**ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశామని గూడెం కొత్త వీధి తాహసిల్దార్ టి.రామకృష్ణ తెలిపారు జికేవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో పోలింగ్ కేంద్రం నెంబర్ 88 వద్ద పోలింగ్ సిబ్బంది కోసం వసతి ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. మండలంలో మొత్తం 117 మంది ఓటర్లు ఉండగా అందులో 63 మంది పురుష,54 మంది మహిళ ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారన్నారు.ఈనెల 27న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక రోజున ఉపాధ్యాయ ఓటర్లందరికి అందరికీ ప్రత్యేక క్యాజువల్ లీవులు ప్రభుత్వం ప్రకటించిందని అందరూ పోలింగ్ బూత్ వద్ద ఓటును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల రోజు ఎంపీడీవో ఆధీనంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు జరుగుతుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా పోలింగ్ బూత్ ప్రాంగణమంతా 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఈనెల 25 నుండి 28 వరకు ఎటువంటి మద్యం అమ్మకాలు చేపట్టకూడదని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ్ సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్యపడాల్, వీఆర్వోలు లింగాలు,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొనుటతో బాటసారి మృతి



**పెళ్లకూరు : ఫిబ్రవరి 22 పెన్ పవర్ ప్రతినిధి** :తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని దొడ్ల వారి మిట్ట గ్రామం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి 12:30 గంటల సమయంలో నాయుడుపేట మండలం మాలయ కోట (ఎమ్మార్ నగర్)ప్రాంతానికి చెందిన షేక్ ఖలీల్ భాషా (36)తండ్రి ఖాదర్ బాషా శ్రీకాళహస్తి కి తన సొంత పనుల నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో గుర్తు తెలియక నాయుడుపేట బైబస్ అనుకుని దొడ్ల వారి మిట్ట గ్రామం జాతీయ రహదారి వద్ద తను ప్రయాణిస్తున్న వాహనం నుండి దిగి తనది ఆ ప్రాంతం కాకపోవడంతో నాయుడుపేట వైపు నడుచుకుంటూ వెళుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందడం జరిగినది, సమాచారం తెలుసుకున్న పెళ్లకూరు పోలీసు వారు మరణించిన వ్యక్తిని శ వపంచినామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిక తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలియజేశారు.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డు



**పెళ్లకూరు : ఫిబ్రవరి 22 పెన్ పవర్ ప్రతినిధి :** పెళ్లకూరు మండలంలో పలు ప్రాంతాలలో ఉచిత ఇసుక పాలసీ పేరుతో ఇసుక మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా స్వర్ణముఖిని తన సొంత సొత్తు లాగా బయట ప్రాంతాలకు తరలించి అటు వ్యవసాయ భూములకు, ఇటు తాగునీటికి కరువై ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు, ఇసుక మాఫియా ఆగడాలు ఎక్కువ అవ్వడంతో గత కొన్ని నెలలుగా పలు గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ, ఫలితము కనిపించిన దాకాలాలు లేవు, ఎట్టకేలకు శనివారం మధ్యాహ్నం పెళ్లకూరు మండలం ఎస్సై నాగరాజు సొ రవ తో తన సిబ్బందితో దిగుచావాలి, పెన్నేపల్లి గ్రామాల వద్ద ఇసుక తరలిస్తున్న ప్రాంతాల్లో గాడిని తీసి ప్రస్తుతానికి అడ్డుకొనుట జరిగింది, ఈ అక్రమ రవాణాను ఇలానే అడ్డుకోవాలని స్థానికులు పలువు రు సంబంధిత అధికారులకు విన్నవిస్తున్నారు, ఈ అడ్డుకట్ట తాత్కాలికమా లేదా వేచి చూడాలి?

# వులకరు ...పలకరు....



**తేలు కుట్టిన దొంగలవలె వ్యవహరిస్తున్న .. రెవిన్యూ మరియు మునిసిపల్ శాఖ అధికారులు**

**ఫిబ్రవరి 22 పెన్ పవర్ ప్రతినిధి : నాయుడుపేట**

తిరుపతి జిల్లా నాయుడుపేట ప్రొబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సమీపంలో సర్వే నంబర్, 66/5 లో 27 సెంట్లు ప్రభుత్వ స్థలం ఉంది. అక్కడ ఆకాశమంత భవనం వెలిసింది. ఇదే విషయాన్ని వసంత ప్రభ దినపత్రిక, లో కథనం ప్రచురితమైంది. అది ప్రభుత్వ స్థలమా, లేక వారి సొంత స్థలమ తేల్చడానికి అధికారులకు ఇంకా ఎన్ని రోజులు కావాలి? సంబంధిత రెవెన్యూ శాఖ ఎందుకు సర్వే చేయడం లేదు? ఆ భవనానికి మున్సిపల్ శాఖ పర్మిషన్ ఎలా ఇచ్చింది. ఆ భవనం ప్రభుత్వ స్థలంలో లేకపోతే మున్సిపల్ ఆఫీసులో భవన నిర్మాణం పర్మిషన్ కొరకు స్థలానికి సంబంధించిన పత్రాలు మున్సిపల్ శాఖ వారికి అందజేస్తారు కదా వాటిని ఎందుకు బయట పెట్టడం లేదు? అధికారులంతా . మీది తెనాలి మాది తెనలే అన్నచందాన వ్యవహరిస్తున్నారు.. సర్వేనుకూడ అటక ఎక్కిస్తున్నారా? నాయుడుపేటలో రోజురోజుకి కబ్జాల పర్వం పెరిగిపోతుంది. సంబంధిత అధికారులు మాత్రం ఆ స్థలం మా పరిధిలోకి రాదు అంటూ ఒకరు ఆ స్థలం ఎక్కడ ఉందో మాకు తెలియదు అంటూ మరొకరు ఒకరి మీద ఒకరు కొంటె సాకులు చెబుతున్నారు. లోగోట్టు పెరుమాళ్ళకి ఎరుక అన్న సామెతను నిజం చేసేలా లోగుట్టు ఏమిటో ఏ అధికారికి ఎంత




ముట్టిందో గాని చర్యలు మాత్రం శూన్యం. కథనాలు వెలువడిన రెండు రోజులు మాత్రం.. తనిఖీలు చేస్తూ.. హడావుడి చేసిన అధికారులు.. తరువాత దానికి సంబంధించిన పత్రాలను పక్కన పెట్టేసి... యదారాజ..తథాప్రజ లాగా అధికారుల వింతపోకడికి పట్టణ ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు అది ప్రభుత్వ స్థలము లేక వారి సొంత స్థలమ ఎన్ని రోజులకు తెలుస్తారో వేచి చూద్దాం.

# న్యాయపరమైన కేసులు సత్వరమే పరిష్కార దిశగా చర్యలు




● మెట్రోపాలిటన్ కమిష నర్ కె.ఎస్ విశ్వనాథన్

**పెన్ పవర్, ఫిబ్రవరి 22.** వి.ఎం.ఆర్.డి.ఏ సమావేశ మందిరంలో శనివా రం జరిగిన ప్రణాళికా విభాగపు పనితీరును జోన్ల వారీగా సమీక్షించిన మెట్రోపాలిటన్ కమిష నర్ కె ఎస్ విశ్వనాథన్,ప్రణాళికా విభాగానికి సంబంధించిన న్యాయపరమైన కేసులు సత్వర మే పరిష్కారమయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగ సంఘాల ప్రతి నిధులతో మాట్లాడి గరివిడి మరియు అడ్డూరు ప్రాంతాలలో అభివృద్ధి చేస్తున్న ఎన్.టి.ఆర్ స్మా ర్ట్ టౌన్షిప్ నందు స్థలాలు సమీప ప్రాంతాలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు కొనుగోలు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. వచ్చే వారాం తానికల్లా ఎట్టిపరిస్థితుల్లో బృహత్ ప్రణాళిక రహదారులకు సంభందించిన రహదారి అభి వృద్ధి ప్రణాళికలను ఆర్.డి.పి. సిద్ధం చెయ్యా లని ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రధాన అర్బన్ ప్లానర్ శిల్పా, ప్లానింగ్ అధికారులు వేంకటేశ్వరరావు, చామం తి, మౌనిక ప్రణాళిక విభాగం సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# సేవకు, ప్రతిభకు గుర్తింపుగా రివార్డులు







● ఉన్నతాధికారుల సమక్షంలో 300 మందికి రివార్డులు
● నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

**విశాఖ క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్, ఫిబ్రవరి 22 :**సిబ్బంది సంక్షేమంతో పాటుగా వారు అందించి న సేవల యందు ప్రతిభను గుర్తిస్తూ,ఉన్నతాధి కారుల సమక్షంలో 300 మందికి రివార్డులను అందజేసిన నగర పోలీసు కమీషనర్ శనివారం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.క్రైమ్ రివ్యూ మీటింగ్ నందు గత నెల జనవరి 26 నుండి ఫిబ్రవరి 21 వరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహి స్తూ 300 మందికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగినది.నగర పోలీసు శాఖ నందు హెూంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గు ర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరి చిన వారికి తగు రివార్డులు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా సిపి గారు చర్యలు తీసుకున్న విషయం విధితమే.గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గం జాయిని సీజ్ చేసిన పలు కేసులలో,చోరీ కాబ డిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిం దితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకే తిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేర స్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషిం చిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 300 మంది, హెూం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూ రు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరిం త మెరుగ్గా విధులు నిర్వర్తించేలా శనివారం క్రైమ్ మీటింగ్ కు నందు నగర పోలీసు ఉన్నతా ధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరు ను ఇవ్వడం జరిగినది. విశాఖ నగరంలో ముం దెన్నడూ లేని విధముగా స్వయంగా సి.పి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అం దరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వ హించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలు పుతూ సి.పి డా.శంఖబ్రత బాగ్చి,కి తమ హృద యపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# కూటమి అభ్యర్థికి మద్దతుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం.






**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 22, పెన్ పవర్.**ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాడు కూటమి ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యురాలు, శ్రీమతి తోయక. జగదీశ్వరి. పాల్గొన్నారు.

ఈ మేరకు మండలంలో గల ప్రభుత్వ విద్యాసంస్థలు :- గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలు :- పి.ఆమిటి, రేగిడి, భద్రగిరి, కే.డీ కాలనీ, మరియు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు :- దొరజమ్ము,దుడ్డుఖల్లు, టిక్కబాయి,తాడికొండ, కొత్తగూడ, కోసింగభద్ర, మరియు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల కేదారిపురం, పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ విప్ జగదేశ్వరి గారు మాట్లాడుతూ, కూటమి మద్దతుతో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి:- పాలకపాటి. రఘువర్మ విజయం ఖాయమని అన్నారు. అదేవిదంగా, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న, పాలకపాటి.రఘువర్మ గారికి ఉపాధ్యాయ వృత్తికి గౌరవాన్ని ఇచ్చే కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థిని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి కోరారు. కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు:-పాడి సుదర్శన్ రావు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి:- నందివాడ కృష్ణబాబు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త:- కద్రక మల్లేశ్వరరావు, దుమ్మంగి సర్పంచ్:- క్రాంతి, పద్మావతి, కళావతి, వెంకట్రావు, చిన్న, రామారావు, కొండలరావు, దాసు, అనిల్,నాగమణి,దివాకర్, భాస్కరరావు, అప్పలస్వామి కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# " జ్ఞాన జ్యోతి " తోనే చిన్నారులకు సమగ్రాభివృది.

**జ్ఞాన జ్యోతి శిక్షణ పేస్ టూ ప్రారంభంలో ఐసిడిఎస్ పి ఓ విజయకుమారి .**



**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 22:** ఐదేళ్ళ లోపు చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసమే జ్ఞాన జ్యోతి పేస్ టూ శిక్షణ ఇ స్తున్నట్టు ఐసిడిఎస్ సి డి పి ఓ విజయకుమారి అన్నారు. మండలంలోని కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం సిడి పి ఓ విజయకుమారి ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి పేస్ టూ శిక్షణ తరగతులను ప్రారంభించారు. అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించే ఈ శిక్షణ లో పిల్లలకు ఫొటో పిక్చర్ తో ఏ విధంగా తయారు చేయాలి, పిల్లలకు అవగాహన కల్పించే ప్రక్రియ, బోధన పద్ధతులపై ఈ పేస్ టూ శిక్షణ లో పి ఓ సంపూర్ణ అవగాహన కల్పించారు. పలువురు తో రంగురంగుల షిట్లలో బొమ్మలు, ఇతర పరికరాలతో కూడిన పిక్చర్స్ కలిగి తక్కువ ఖర్చు తో ఎక్కువగా ఆలో జింపజేసే సృజనాత్మక బోధనా పరికరాలు తయారు చేయటానికి కృషి చేయాలన్నారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఆకర్షణమైన బోధన చేయాలన్నారు .ఈ సందర్భంగా పలు ఆకృతులను , రంగురంగుల కాగితాలతో తయారు చేయించి చార్టల ద్వారా వాటి అంశాలను వివరింప జేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సునీతా, కొండమ్మ, బాలామణి, కనక మహాలక్ష్మిలు ప్రయోగాత్మకంగా పలు రకాలు కార్యకర్తలతో చేయించారు.మండలంలోని అన్ని సెంటర్ల అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు , సినియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సిబ్బంది భాను తదితరులు పాల్గొన్నారు.

## పిసా చట్టం అమలుకు కమిటీలు కృషి చేయాలి.

**పిసా చట్టం శిక్షణ ముగింపు లో ఎంపీడీవో ప్రసాద్.**



**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

ప్రభుత్వం కల్పించిన పిసా చట్టం అమలులో నూతన కమిటీ సభ్యులు షెడ్యూల్ ప్రాంతాల్లో ప్రజల స్వయం పాలనకు దోహద పడేలా పిసా దృక్పథంతో పని చేయాలని ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ అన్నారు. వారం రోజులుగా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, నూతన పిసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీటీసీ, ఇతర డ్వాక్రా, వెలుగు తదితర మహిళాలకు అందించిన పిసా చట్టం అమలుపై కల్పించిన శిక్షణ తరగతులు నేటితో ముగిశాయి. ఈ ముగింపు సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో పీసా చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని ఇందుకు నూతన కమిటీ లు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేస్తూ ముందుకు నడిచినప్పుడే ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎస్ ఐ ఆర్డి డిప్యూటీ డైరక్టర్ జె. రామనాధం మాట్లాడుతూ... పిసా గ్రామ సభలకు ప్రత్యేక అధికారాలు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు గిరిజనులకు పూర్తి స్థాయిలో అందించేందుకు ప్రతి కమిటీ కృషి చేయాలని కోరారు. ఈ ముగింపు కార్యక్రమం లో ఏ ఒ,ఈఒపిఅర్డి, ఎం ఓటీ లకు మరియు ఆఫీస్ సిబ్బందికి డిప్యూటీ డైరక్టర్ రామనాదం అభినందనలు తెలిపారు. ఈ శిక్షణ లో అనంతరం శిక్షణ పొందిన వారిచే పిడ్బ్యాక్ మరియు , ఆన్లైన్ ద్వారా క్విజ్ నిర్వహించన వారికి కార్యక్రమంలో పాల్గొన్న వారికి తగిన సర్టిఫికెట్స్ అందించి అభినందనలు తెలిపారు. ఈ శిక్షణ కు వారం రోజుల పాటు పూర్తి సహకారం అందించిన డిజిటల్ అసిస్టెంట్ కె. ప్రసాద్ (అంతాడ) ఇతర సిబ్బందికి సంబధిత అధికార్లు ప్రత్యేక అభినందలు తెలియజేసారు.

# భీమడోలు మండలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు






**ఏలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22:** పంచాయతీ రాజ్ కమిషనర్, జిల్లా కలక్టరు ఆదేశాలు మేరకు జిల్లా గ్రామపంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండలంలో రెండు రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు లు నిర్వహించినట్లు భీమడోలు ఎంపీడీవో సిహెచ్ పద్మలత తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండుగొలను, భోగాపురం గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి తడిచెత్త పొడి చెత్త ఏవిధముగా వేరు చేసి ఇవ్వాలి,వేరు చేసిన రెండు రకాల చెత్తను సంపద కేంద్రాలకు తరలించే పారిశుధ్య కార్మికులకు అందించే విధంగా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మలత తెలిపారు.తడి చెత్తను వర్మీ ఎరువు తయారు చేయుట పొడి చెత్తను ఆయా తొట్టెలలో వేసి ప్రతి గురువారం వర్మీ వేరువు పొడి చెత్తను అమ్మి సదరు సొమ్మును పంచాయితీ నిధులకు జమ చేయుట ప్లాస్టిక్ ను నిర్మూలించుట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం భీమడోలు మండలంలో గల అన్ని గ్రామపంచాయితిలలో పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది సచివాలయా సిబ్బంది పారిశుధ్య సిబ్బంది, డి ఆర్ డి ఏ సిబ్బంది సంపద కేంద్రాల మెంబర్లతో గ్రామాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమము లో ఎండిఓ సిహెచ్ పద్మలత, ఈవో పి ఆర్ డి ఏ.సుందరి పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

## బాబురావును పరామర్శించిన మురళీరాజు




**ప్రత్తిపాడు, పెన్ పవర్ ఫిబ్రవరి 22 :**ధర్మవరం గ్రామానికి చెందిన కొప్పన బాబురావు భార్య ఇటీవల మరణించడంతో ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ు% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు బాబురావు ను వారి కుమారుని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి , కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , జువ్వల దొరబాబు, తుపాటి బాబ్జి, కోలా సూరిబాబు , నల్లా వెంకటేష్ , యాళ్ల యేసు, ముడదా యేసు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా....ముదునూరి





**ప్రత్తిపాడు, పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** మండలంలోని పోతులూరు గ్రామంలో వల్లు ఏసుబాబు ఇటీవల స్వర్గస్తులయ్యారు. వారి కుటుంబాని పరామర్శించి, ఆర్ధిక సాయం చేసి, కష్టంలో ఉన్న ప్రతి పేదవారికి అండగా ఉంటానని ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ు% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండి రాంబాబు , శెట్టి సత్తిబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, చెక్కపల్లి నాగేశ్వరరావు, చెక్కపల్లి బుజ్జిబాబు, శెట్టి నాగరాజు, కొల్లు ముసలయ్య, ఎంపీటీసీ నానిపల్లి చంటి , కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , కోలా సూరిబాబు , నల్లా వెంకటేష్ , యాళ్ల యేసు, ముడదా యేసు తదితరులు పాల్గొన్నారు.

# పాఠం తెర మరుగేనా





**-ఇద్దరు విద్యార్థులకు ఒక టీచర్!**

**ఏలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** సాధారణంగా తరగతి గదిలో చెప్పే పాఠాలు కన్నా డిజిటల్ తెరపై బోధించే విద్యపై విద్యార్థుల ఆసక్తి చూపుతారనే ఉద్దేశంతో గత తెదేపా ప్రభుత్వం సాంకేతికను పాఠశాలల కు అనుసంధానించి డిజిటల్ విద్యాబాధనకు శ్రీకారం చుట్టింది. 2017-18 విద్యా సంవత్సరంలో వర్చువల్ తరగతి గదులు ఏర్పాటు చేసింది. బట్టీ విధానానికి స్వస్తి చెప్పి విద్యార్థుల్లో మానసికోల్లాసం కలిగించే విద్య అందించాలని సంకల్పించింది. ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని అటకెక్కించింది. తెరపై పాటలు బోధించడం వల్ల విద్యార్థులు ఆసక్తిగా చూస్తూ వినడమే కాకుండా వాటిని సులువుగా అర్థం చేసుకునేందుకు ఉపయోగపడేది. దృశ్య శ్రవణ విధానం ద్వారా కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు ఈ పాఠాలు బోధించేవారు. దీంతో విద్యార్థులు సులభంగా మననం చేసుకో గలిగేవారు. తొలి విడతలో జిల్లాలో 100కు పైగా పాఠశాలల్లో వర్చువల్ తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. ఒక్కో తరగతి గదికి రూ.5 లక్షలు విలువైన పరికరాలు సమకూర్చారు.చింతలపూడి నియోజకవర్గ లింగపాలెం మండలంలో 34 పాఠశాలకు డిజిటల్ విద్యా బోధనకు డిజిటల్ తెరలు అందించారు. దీనిలో భాగంగా మండలంలోని తో చిలుక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ తెరను సమకూర్చారు వీడియోలతో బోధించడం వల్ల పాఠం సులభంగా విద్యార్థులకు అర్థమయ్యేది. విద్యార్థుల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇవి ఎంతగానో దోహదపడేవి. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వీటిని నిర్లక్ష్యం చేయగా, పాఠశాల విద్యాశాఖ కూడా పట్టించుకోలేదు. ఫలితంగా ఆశయం అటకెక్కింది. దీని గురించి లింగపాలెం మండలం విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా పాఠశాలలో డిజిటల్ తెరపై పాఠాలు బోధిస్తున్నామన్నారు. పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉన్నారని వివరించారు.

**సాధారణంగా తరగతి గదిలో చెప్పే పాఠాలు కన్నా డిజిటల్ తెరపై బోధించే విద్యపై విద్యార్థుల ఆసక్తి చూపుతారనే ఉద్దేశంతో గత టిడిపి ప్రభుత్వం సాంకేతిక విద్యను పాఠశాలలకు అనుసంధానించి డిజిటల్ విద్యాబాధనకు శ్రీకారం చెప్పింది. లింగపాలెం మండలంలో విద్యా వ్యవస్థ పనితీరు అస్తవ్యస్తంగా మారింది. మండల స్థాయి విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ లోపం కారణంగా పలు పాఠశాలల్లో విద్యాబోధన సరిగా జరగడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలల బాట పట్టే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు లింగపాలెం మండలం తోచిలుక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కళకళలాడేదని, విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా నేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇద్దరు విద్యార్థులతో వెలవలబోతోంది. పాఠశాలలో డిజిటల్ పాఠాలకు పిలువు కాల్ ఇచ్చారు. పాఠశాలకు మంజూరు చేసిన డిజిటల్ తెర పాఠశాలకు చేరే సమయంలో పగుళ్ల ఇవ్వడంతో దానిపై మండల విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడంతో అది కాస్త మూలకు చేరింది.**





# స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి జీ వి సుందర్ గెలుపు తథ్యం



**గోకవరం పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** పట్టభద్రులైన మేధావులు, రాజకీయ విశ్లేషకులు ప్రజా సేవ సంఘాల నాయకులు,ఇతర పట్టభద్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ తనయుడు జీవీ సుందర్ గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటును వేసేందుకు సిద్ధంగా ఉన్నారని స్వతంత్ర అభ్యర్థి తరఫు మండల కోఆర్డినేటర్ కంచుమర్తి రాజశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. సుందర్ ను ఎమ్మెల్సీ గా గెలిపించి నట్లయితే ఉమ్మడి ఉభయగోదావరి గోదావరి జిల్లాలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ కేంద్రం, మెగా జాబ్ మేళాలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ప్లే స్కేల్, యువతలో వ్యాపారాల పట్ల ప్రోత్సాహం, ప్రైవేటు ఉద్యోగస్తులకు నైపుణ్య అభివృద్ధి కేంద్రాల ద్వారా తమ నైపుణ్యాలను ఆన్లైన్లో మెరుగుపరుచుకునేందుకు సహాయం చేయడం జరుగుతుందని, ప్రభుత్వ ఉద్యోగస్తులకు పాత పెన్షన్ విధానాన్ని సపోర్ట్ చేస్తూ 12వ పిఆర్సిని సాధించడం, ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం విద్యార్థులకు స్కాలర్షిప్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలా అనేక అంశాలతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న జీవీ సుందర్ ను గెలిపించేందుకు గ్రాడ్యుయేట్ ఓటర్లు పట్ట బద్రులందరూ ముందుకు వస్తున్నారని సుందర్ గెలుపు తథ్యం అని కోఆర్డినేటర్ కె రాజశేఖర్ అన్నారు. ఇప్పటికే గోకవరం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు రాజశేఖర్ తెలిపారు.

## ఇంధన కుటుంబానికి మురళీరాజు ఆర్ధిక సాయం...



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** మండలంలోని పోతులూరు గ్రామంలో ఇందన రాము ఇటీవల మరణించడంతో వారి కుటుంబాని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని భరోసా కల్పించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ు% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండి రాంబాబు, శెట్టి సత్తిబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, టేకు శ్రీహరి , టేకు రవి బాబు , శెట్టి నాగరాజు , కొల్లు ముసలయ్య , ఎంపీటీసీ నానిపల్లి చంటి , కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , జువ్వల దొరబాబు , తుపాటి బాబ్జి, కోలా సూరిబాబు , నల్లా వెంకటేష్ , యాళ్ల యేసు , ముడదా యేసు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నేనుంటా....మురళీరాజు

**ట్రస్టు ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సాయం...**



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** మండలంలోని పోతులూరు గ్రామంలో ఎంపిటిసి ముప్పిడి ఏసుబాబు చిన్నాన్న ముప్పిడి అర్జునుడు ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ు% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు వారి కుటుంబాని పరామర్శించి, 5000 ఆర్థిక సాయం చేసి, కష్టంలో ఉన్న ప్రతి పేదవారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండి రాంబాబు , శెట్టి సత్తిబాబు , చెక్కపల్లి నాగేశ్వరరావు , చెక్కపల్లి బుజ్జిబాబు , శెట్టి నాగరాజు , కొల్లు ముసలయ్య , ఎంపీటీసీ నానిపల్లి చంటి , కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , కోలా సూరిబాబు , నల్లా వెంకటేష్ , యాళ్ల యేసు , ముడదా యేసు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ పంచాయతీగా మన గ్రామాన్ని నిలుపుదాయి-డీపీఓ శాంతమణి




**గోకవరం పెన్ పవర్ ఫిబ్రవరి 22 :** స్వచ్ఛ సర్వేక్షణ్ పంచాయతీగా మన గ్రామాన్ని నిలుపుదామని జిల్లా గ్రామపంచాయతీ అధికారిణి వి శాంతమణి పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రం గోకవరంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో అమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీపీఓ శాంతమణి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాలు మేరకు గోకవరంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు.ప్రతి గ్రామంలోను తడి,పొడి చెత్తను సేకరించి దానిని చెత్తనుండి సంపద కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ప్రతి గ్రామంలో చెత్తనుండి సంపద కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.దీనిపై ప్రజలుకు పూర్తిగా అవగాహన కల్పించడం కోసం ఈ నెల 22,23 తేదీల్లో రెండు రోజులు శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.చెత్తనుండి సంపద కేంద్రంలో తయారుచేసిన ఎరువులు సేంద్రియ ఎరువులుగా పంటపొలాలుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.రైతులు నిర్ధారించిన రేటుకి కొనుగోలుచేసి పంట పొలాలకు వేసుకొని అధిక దిగుబడి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పంచాయతీ అధికారిణి ఎం నాగలత,ఈఓపిఆర్డీ ఎం.రాజేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శిలు,సచివాలయం, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదేవరపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 22:**జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలంలో శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అన్నదేవరపేట గ్రామములో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, డ్వాక్రా మహిళలకు తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం గురించి వివరించడం జరిగినట్లు అన్నదేవరపేట పంచాయతీ కార్యదర్శి డి.ఎస్.సి.శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.చిన రామారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిరంగు శ్రీనుకు ఎమ్మెల్సీ తోట పరామర్శ



**మండపేట. పెన్ పవర్.ఫిబ్రవరి 22:**మాతృమూర్తిని కోల్పోయి విషాదంలో వున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు, కాపు అభ్యుదయ సంఘం నాయకుడు శిరంగు శ్రీనివాస్‌ను శాసన మండలి సభ్యుడు తోట త్రిమూర్తులు శనివారం పరామర్శించారు. 12 వ వార్డులోని ఆయన నివాసానికి వెళ్లి స్వర్గీయ చంద్రావతి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు పట్టణ ప్రముఖుడు, ప్రముఖ వ్యాపారవేత్త బిక్కిన చిన్న పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో తణుకు అశోక్, నందికోళ్ల శ్రీను, నందికోళ్ల సూరిబాబు, వీరబాబు, శ్రీరామ్, కర్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.